తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
15 మే 2024
సంపుటి : 01
సంచిక : 347
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సొంత ఇల్లు కారు లేని మోడీ

- రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు
- అఫిడవిట్‌లో ప్రకటించిన ప్రధాని

తరంగాలు-న్యూఢిల్లీ,

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకున్న ఆస్తుల వివరాలను వెల్లడించారు. రూ.3.02 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని ప్రకటించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా వారణాసిలో ఆయన సోమవారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను పొందుపరిచారు. అందులో తన పెట్టుబడులు, స్థిర, చరాస్తులను డిక్లేర్ చేశారు. 2014లో మోదీ డిక్లేర్ చేసిన ఆస్తులతో పోల్చుకుంటే 2019లో ఆస్తులు స్వల్పంగా పెరిగాయి. 2014లో తన ఆస్తి విలువ రూ1.66 కోట్లు ఉన్నట్టు ఆయన డిక్లేర్ చేశారు. 2019లో అది రూ.2.51 కోట్లకు పెరిగినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫామ్స్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా, తాజాగా ఆయన ప్రకటించిన ఆస్తుల వివరాల ప్రకారం, రూ.2.67 లక్షలు విలువచేసే నాలుగు బంగారు ఉంగరాలు ఉన్నాయి. అదనంగా, రూ.9.12 లక్షలు విలువచేసే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్ ఉన్నాయి. ఎన్ఎస్‌సీలో ఆయన పెట్టుబడి 2019లో 7.61 లక్షల నుంచి సుమారు రెండు లక్షలు పెరిగింది. దీనికితోడు, రూ.2.85 కోట్లు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఈఆబ) రూపంలో ఉన్నట్టు 2024 అఫిడవిట్ తెలిపింది. అయితే, ప్రధానికి ఎలాంటి భూములు కానీ, ఇల్లు, కారు, షేర్లు, మ్యూచుఫల్ పండ్స్‌లో పెట్టుబడులు కానీ లేవు. ఆయన చేతిలో రూ.52,920 నగదు మాత్రమే ఉంది. ప్రభుత్వ జీతం, బ్యాంకుల నుంచి వడ్డీలను

-మిగతా 2 లో

# 13 ఎంపీ స్థానాలు గెలవబోతున్నాం



- కంటోన్మెంట్‌లో 20 వేల మెజార్టీ సాధిస్తున్నాం
- బిజెపికి 210 సీట్లు కూడా దాటబోవు
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 13 ఎంపీ సీట్లు వస్తాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగిశాయని... ఇక తన దృష్టి అంతా పరిపాలన పైనే అని తెలిపారు. బీఆర్ఎస్ ఎలక్షన్ ఎలా చేసిందనే దానిని బట్టి రిజల్ట్ ఉంటుందని చెప్పుకొచ్చారు. మంగళవారం మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఎవరి ఓట్లు నేతలు తీసుకుంటే ఎలక్షన్ అంచనా వేయొచ్చని అన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ 20 వేల మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద 210 ఎంపీ సీట్లు కూడా దాటేలా లేదన్నారు. తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 9 నుంచి 13 ఎంపీ స్థానాలు గెలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పోలింగ్ సరళిపై మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సికింద్రాబాద్‌లో గతం కంటే పోలింగ్ మెరుగైందని, కాంగ్రెస్ అభ్యర్థికి కనీసం 20వేల మెజార్టీ వస్తుందన్నారు. ఆరేడు స్థానాల్లో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మెదక్‌లో భాజపా మూడో స్థానంలోకి వెళ్లింది. ఏ పార్టీకి ఆ పార్టీ పనిచేసి ఉంటే అంచనా వేయడం సులువు. భారాస శ్రేణులు పూర్తి స్థాయిలో భాజపాకు పనిచేశాయి.

-మిగతా 2 లో



## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

- 400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం
- బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి

తరంగాలు-న్యూఢిల్లీ, లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతున్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్

-మిగతా 2 లో



## కవితకు మరోమారు నిరాశ

-20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ,
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ఎల్సీ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ

-మిగతా 2 లో

# ప్రాంతీయ పార్టీలదే ఇక హవా




- ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్
- బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
- కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
- బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
- కెసిఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

తరంగాలు-రాజన్న సిరిసిల్ల,

పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే

-మిగతా 2 లో





## రాష్ట్రవ్యాప్తంగా 3శాతం పెరిగిన ఓట్లు

- అంచనాకు అందని ఓటరునాడి
- పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా

తరంగాలు-హైదరాబాద్,

ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా

-మిగతా 2 లో



## రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణలో రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. మంగళవారం, బుధవారం కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది. గురువారం ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే

-మిగతా 2 లో

# కవితకు మరోమారు నిరాశ

(మొదటి తరువాయి)
ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

# సొంత ఇల్లు కారు లేని మోడీ



(మొదటి తరువాయి)
తన ఆదాయ మార్గాలుగా మోదీ ప్రకటించారు. తన భార్య ఆదాయమార్గాలు తనకు తెలియవని ఆయన తన అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. అలాగే, తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు కానీ, ప్రభుత్వ బకాయిలు కానీ లేవని ఆయన ప్రకటించారు. ఇకపోతే 1978లో దిల్లీ యూనివర్సిటీలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్.. 1983లో గుజరాత్ యూనివర్సిటీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ పూర్తి చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఇప్పటివరకు తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని తెలిపారు. ఏడో దశలో భాగంగా జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరగనుంది.

# ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

(మొదటి తరువాయి)
పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.

# రాగల మూడు రోజుల్లో తెలంగాణలో తేలికపాటి వర్షాలు



(మొదటి తరువాయి)
అవకాశం ఉందని వెల్లడించింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఆవర్తనం ఏర్పడిందని వాతావరణకేంద్రం సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు పడతాయని హైదరాబాద్‌లోని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ రోజు, బుధవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాలో 30, 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ఇక గురువారం ఉదయం నుంచి భారీగా ఈదురుగాలులతోపాటు ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది. మహారాష్ట్రలోని పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో అవర్తనం ఏర్పడిందని వాతావరణ కేంద్రం విడుదల చేసిన ప్రకటనలో వివరించింది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అయితే వర్షాలు నేపథ్యంలో పలు ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముందని.. ఈ నేపథ్యంలో తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆ యా జిల్లా ఉన్నతాధికారులకు సూచించినట్లు వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే ఈ వర్షాల కారణంగా ఎల్లో అలర్ట్ జారీ చేసినట్లు వివరించారు.

# 13 ఎంపి స్థానాలు గెలవబోతున్నాం

(మొదటి తరువాయి)

భాజపాకు ఇవాళ ఫీడ్ బ్యాక్ తెప్పించుకుంటే 13 స్థానాలు వస్తాయని సమాచారం ఉంది. ఇంతటితో రాజకీయ కార్యకలాపాలు ముగిశాయి. ఇప్పటినుంచి పరిపాలనపై దృష్టి ఉంటుందన్నారు. రేపటి నుంచి పరిపాలనపై పూర్తిగా దృష్టి పెడుతామన్నారు. ధాన్యం కొనుగోలు రుణమాఫీపై దృష్టి పెడతామని వివరించారు. స్కూళ్లు ఓపెన్ అవుతాయి కాబట్టి వాటిపై దృష్టి పెడుతామని అన్నారు. రుణమాఫీ కోసం ఎఫ్ఆర్బీఎం పరిధిలో లోన్ తీసుకుంటామని చెప్పారు. ఇక రాజకీయం ముగిసిందని.. రాష్ట్రంలో తన దృష్టి పూర్తిగా పరిపాలనపైనే పెడుతానని తెలిపారు. ప్రతిపక్షాలు విమర్శలు ఏం అనుకున్న తాను పట్టించుకొనని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు కూడా పూర్తిగా ఇవ్వలేదని ప్రతిపక్షాలు అన్నాయని.. ఇప్పుడు రైతు బంధు నిధులు వేశాక మా క్రెడిట్ అని చెబుతున్నారని అన్నారు. అసెంబ్లీలో చర్చ చేసి ఏదైనా నిర్ణయం తీసుకుంటామని... లేదంటే అఖిలపక్షం పెడుతామని చెప్పారు. రేషన్ షాపుల్లో నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసి పంచుతామని స్పష్టం చేశారు. సామాన్యులు కొనుగోలు చేసే 9 వస్తువులు రైతుల నుంచి కొనుగోలు చేసి ఇస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రజలకు ఇస్తామని మాటిచ్చారు. స్టేట్‌కు ఏం కావాలో వాటిని అమలు చేసేలా చూస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ, సమస్యలు, విద్యా సంవత్సరం మొదలుకానుంది, సన్నబియ్యం సరఫరా, పుస్తకాలు, యూనిఫామ్ తదితర అంశాలపై సమీక్ష చేస్తా. ఫార్మర్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దానికి ఆదాయం సమకూర్చుతాం. దాని ద్వారా రుణం తీసుకుని రైతు రుణమాఫీ చేస్తాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. రేషన్ దుకాణాల ద్వారా గతంలో మాదిరి ఎక్కువ వస్తువులు తక్కువ ధరకు ఇస్తాం. ఏయే వస్తువులు ఇవ్వొచ్చో పరిశీలించి నిర్ణయిస్తాం. ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

(మొదటి తరువాయి)
ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్లు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷–డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా 3శాతం పెరిగిన ఓట్లు

(మొదటి తరువాయి)
ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం




అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

## 304వ రోజు అన్నదానం




**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో అన్నమనేని శైలజ ( శ్రేయ ) కరీంనగర్ , శివప్రసాద్ వాసుపల్లి ( పవన్ ) మంచిర్యాల ప్రాంతానికి చెందిన ది వన్ ఫ్రెండ్స్ సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 304వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అన్నమనేని శైలజ ( శ్రేయ ) , శివప్రసాద్ వాసుపల్లి (పవన్) , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# 50వేల ఓట్ల మెజారిటీతో బీజేపీ దే గెలుపు

**-మోడీని బలపర్చడానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు..**
**-బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి**

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

మోడీని బలపర్చడానికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని,50వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందడం ఖాయం అని వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం హనుమకొండ, హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బిజెపి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్, వరంగల్ - నల్లగొండ -ఖమ్మం గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ అమెరికా,హైదరాబాద్, బెంగుళూరు నుండి కూడా వచ్చి నాకు ఓటేశారని, ప్రజలను ప్రలోభ పెట్టినా కూడా వాళ్ళు నావైపు ఉన్నారన్నారు.నన్ను చూస్తే కాంగ్రెస్ వాళ్ల వెన్నులో వణుకు పుడుతుందన్నారు. పోలింగ్ జరుగుతున్నా కూడా ఓట్ ఫర్ కాంగ్రెస్ అని సోషల్ మీడియాలో ప్రచారం చేశారని అన్నారు.బీజేపీ కి పూర్వ వైభవం రావాలని కసితో మా క్యాడర్ పని చేసారు.సైలెంట్ ఓటింగ్ నాకే మొగ్గు చూపుతుంది అని అన్నారు. అనంతరం ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని భారీ మెజారిటో గెలువబోతున్నామని తెలిపారు.పోలింగ్ జరుగుతుంటే నిబంధనలు ఉల్లంఘించి సోమవారం సీఎం రేవంత్ ప్రెస్ మీట్ పెట్టారు.కాంగ్రెస్ కన్నా ఎక్కువ సీట్లు సాధిస్తాం అని అన్నారు. వాళ్ళ ఓటమిని సీఎం అంగీకరించారని చెప్పారు. ఎమ్మెల్సీగా నాకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మీ సేవ చేసుకునే అవకాశం నాకు ఇవ్వండి అని కోరారు.పార్టీలు మార్చే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంట్ ప్రభారి డా.వి.మురళీధర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి మర్తినేనీ ధర్మారావు, మాజీ ఎమ్మెల్యే వన్నల శ్రీరాములు, ఎస్సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# సామాన్యుడిలా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ దంపతులు సామాన్యుల్లా క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం రిటర్నింగ్ అధికారి ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో జిల్లా అటవీ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం సంఖ్య 195 లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సజావుగా జరుగుతున్నట్లు, జిల్లా అటవీ అధికారి కార్యాలయం పోలింగ్ కేంద్రంలో ఉన్న తమ ఓటు హక్కును తాము బాధ్యతగా వచ్చి వినియోగించుకోవడం జరిగిందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రజలు తమకు అందించిన పోలింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఐ.డి. కార్డు లేదా ప్రభుత్వం జారీ చేసిన 12 గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక గుర్తింపు కార్డు తీసుకొని వచ్చి పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మనం వేసే ఓటే మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ ఎన్నికల్లో మనమంతా భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్క ఓటరు ఓటు వేయాలని ప్రజాస్వామ్యాన్ని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.



## స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన సిపి



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంల భద్రత కోసం ఏర్పాటు చేసిన మూడు అంచల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం ఈవీఎంల భద్రత కోసం చేపట్టాల్సిన భద్రత చర్యలపై క్షేత్రస్థాయిలో వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్ష జరిపారు.

# ఎవరూ ఊహించని మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలుపు

**-కాంగ్రెస్ కి ఓటు వేసిన ప్రతిఒక్కరికీ రుణపడి ఉంటాం**
**-జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

భారతదేశ దశదిశను మార్చేందుకు ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకున్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు.. ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన రామసహాయం రఘురాం రెడ్డిని గెలిపించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏడు నియోజకవర్గాల్లో ఓటు వేసిన ప్రజానీకానికి రుణపడి ఉంటామన్నారు. ఇందుకోసం రాత్రింబవళ్లు నిద్రహారాలు మాని కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల, అభిమానుల, కార్యకర్తల సేవలు మరువలేనివన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు మండుటెండను సైతం లెక్కచేయకుండా పోలింగ్లో పాల్గొన్నారంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ప్రజలకు ఎంత వ్యతిరేకత ఉందో అర్థమవుతుందన్నారు. గెలుపు కళ్లముందే కనబడుతుందని ఉమ్మడి ఖమ్మంజిల్లా చరిత్రలోనే ఎవరూ ఊహించనంత మెజారిటీతో ఆర్ఆర్ఆర్ గెలువబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. అలాగే పాలేరు నియోజకవర్గ బాధ్యుడిగా వ్యవహరించిన తనకు పాలేరులో పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆదరించిన తీరు ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయడం జరిగిందన్నారు. వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు.



## ఆహారనాళంలో ఇరుక్కుపోయిన మటన్ ఎముక..!

**- వృద్ధుడికి నెల రోజులుగా తీవ్ర సమస్య**
**- గుండెకు సమీపంలో ఆహార నాళానికి రంధ్రం**
**- ఎండోస్కొపీ ప్రొసీజర్‌తో తీసేసిన కామినేని వైద్యులు**

**తరంగాలు-సిటీబ్యూరో**




యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు సుమారు నెల రోజుల క్రితం ఓ పెండ్లిలో మటన్ తింటూ, పండ్లు లేకపోవడంతో పొరపాటున ఓ ఎముక మింగేశారు. ఆహారనాళంలో ఇరుక్కుపోయిన ఆ ఎముక.. లోపల రం ధ్రం చేసి, తీవ్ర ఇన్ఫెక్షన్‌కు కారణమైంది. ఎదభాగం మధ్య లో తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న ఆ వద్ధుడు.. ఎట్ట కేలకు ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్‌కు వచ్చారు. తొలుత నార్కట్‌పల్లిలోని కామినేనికి వెళ్లగా అక్కడ ఎండోస్కొపీ చేసి ఎముక ఉందన్న విషయాన్ని గుర్తించి, ఎల్బీనగర్ ఆస్పత్రికి పంపారు. ఇక్కడ కన్సల్టెంట్ మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ రాధిక నిట్టల నేతృత్వంలోని వైద్యబృందం ఆయనను క్షుణ్నంగా పరిశీలించి, తగిన పరీక్షలు చేసి శస్త్రచికిత్స అవసరం లేకుండా ఎండోస్కొపిక్ ప్రొసీజర్‌తోనే ఎముకను అత్యంత జాగ్రత్తగా బయటకు తీశారు. ఇందుకు సంబం ధించిన వివరాలను డాక్టర్ రాధిక వివరించారు. ”66 ఏండ్ల శ్రీరాములుకు దవడ పండ్లు లేకపోవడంతో మటన్ ముక్కను నమలకుండా నేరుగా మింగేశారు. దీంతో దాదాపు 3.5 సెంటీమీటర్ల పొడవున్న ఎముక ముక్క కూడా లోపలకు వెళ్లింది. ఈ విషయం మొదటి తెలియకపోయినా.. రెండు మూడు రోజుల తర్వాత ఛాతీలో నొప్పి రావడంతో స్థానిక వైద్యులకు చూపి స్తే అల్ట్రాసౌండ్ స్కానింగ్ తీసి గ్యాస్ట్రిక్ ట్రబుల్ అనుకుని మందులు ఇచ్చారు. కానీ నొప్పి తగ్గకపోవడంతో కామినేని హాస్పిటల్‌కు వచ్చారు. నెల రోజులుగా ఆ ముక్క ఇరుక్కుపోవడం వల్ల ఆహారనాళానికి రంధ్రం చేసింది. ఆ ప్రాంతంలో ఇన్ఫెక్షన్ ఏర్పడి, పుండ్లు కూడా పడ్డాయి. కొంత చీము చేరింది. ఇదంతా గుండెకు బాగా దగ్గరగా ఉంది. దీన్ని అత్యంత జాగ్రత్తగా ఎండోస్కొపీ ప్రొసీజర్‌లోనే తొలగించాం. లేనిపక్షంలో అక్కడ పెర్ఫొరేషన్ లాంటి మరిన్ని సమస్యలు వచ్చేవి” అని తెలిపారు.

# ఎన్నికల పత్రాల పక్కాగా పరిశీలన

**- రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ రేపి గౌతమ్**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

లోకసభ సాధారణ ఎన్నికల పోలింగ్ సంబంధించిన పత్రాలను పక్కాగా పరిశీలించామని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో యంత్రాల తరలింపు ప్రక్రియ అనంతరం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టేతో కలిసి పోటీలో ఉన్న అభ్యర్థులు/ ఎన్నికల ఏజెంట్లతో పోలింగ్ సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ముగిసిన అనంతరం పటిష్ట బందోబస్తు నడుమ ఇవిఎం యంత్రాలను రిసెప్షన్ సెంటర్ కు, అక్కడి నుండి స్ట్రాంగ్ రూములకు తరలించామని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, గతం కంటే అధిక పోలింగ్ జరిగిన పోలింగ్ కేంద్రాల పత్రాలను పరిశీలించారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో జరిగిన పోలింగ్ సరళి వివరాలను రిటర్నింగ్ అధికారి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు, అధికారులు, అభ్యర్థులు, వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# స్ట్రాంగ్ రూములకు ఈవీఎంల తరలింపు పూర్తి

**-రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతం**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లకు ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియ పూర్తయిందని ఖమ్మం పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ లలో ఇవిఎం యంత్రాల తరలింపు ప్రక్రియను ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఇవిఎం యంత్రాలను స్ట్రాంగ్ రూములకు తరలించి భద్రపరిచామని తెలిపారు. ఇవిఎం యంత్రాలు స్ట్రాంగ్ రూంకు తరలింపు ప్రక్రియ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పారదర్శకంగా యంత్రాలను తరలించామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం లకు మూడంచెల పటిష్ట భద్రత కల్పించినట్లు ఆయన అన్నారు. సీఆర్పీఎఫ్, ఆర్మ్డ్, స్థానిక పోలీసులు భద్రతగా నిరంతరం 24%ఇ%7 కాపలా కాస్తారన్నారు. స్ట్రాంగ్ రూం కు అన్ని వైపులా సిసికెమెరాలు, టెర్రస్ పై నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాల ఫుటేజ్ లు చూడడానికి టెలివిజన్ లు ఏర్పాటుచేశామన్నారు. సిసి కెమెరాలు అంతరాయం లేకుండా పనిచేయుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు, అభ్యర్థుల ఏజెంట్లు వచ్చి టెలివిజన్ లో సిసికెమెరాల పరిశీలించవచ్చని, పాసులు ఉన్నవారు స్ట్రాంగ్ రూం ల వద్దకు వెళ్లి పర్యవేక్షణ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, సహాయ ఎన్నికల అధికారులు ఆదర్శ్ సురభి, బి. సత్యప్రసాద్, వేణుగోపాల్, ఎం. రాజేశ్వరి, గణేష్, రాజేందర్, మధు తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికల్లో కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు...


**-డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ...**



**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

సోమవారం జరిగిన లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ ,తెలంగాణ రాష్ట్ర పరిధిలో గల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అనుబంధ సంఘాల అధ్యక్షులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, మండల అధ్యక్షులకు, మండల ప్రజా ప్రతినిధులకు ,గ్రామ అధ్యక్షులకు, గ్రామ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ,పోలీసు అధికారులకు, ప్రతి శాఖల ఉన్నత అధికారులకు,వరంగల్ పార్లమెంట్ ప్రజలకు ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై అహర్నిశలు శ్రమించిన ప్రతి ఒక్కరికి డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ మొత్తంలో దాదాపు 14 సీట్లు గెలిపించుకోవడం ఖాయం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తథ్యం అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయం అని అన్నారు.

## తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -ఐపీవో సుచెందర్



**పినపాక/తరంగాలు**

తపాలా శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐపీవో సుచెందర్ కోరారు.తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం సబ్ పోస్ట్ ఆఫీస్ లో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలు, పొదుపు, బీమా సేవలను సద్వినియోగం చేసుకుంటే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా ఏర్పడుతుందన్నారు.తపాలా శాఖలోని పొదుపు, ఇన్సూరెన్స్ పథకాల గూర్చి గ్రామ ప్రజలందరికీ ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.రి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్సై వెంకటప్పయ్య**



**పినపాక/తరంగాలు**

ప్రతీ ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని ఎస్సై వెంకటప్పయ్య సూచించారు. డిఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు సైబర్ నేరాలపై, సోషల్ మీడియా వినియోగంపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మొబైల్ ఫోన్ లకు వచ్చే అనవసర మెసేజ్ లింకులను ఓపెన్ చేయరాదని సూచించారు. ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపు ఖాయం



**తరంగాలు /మహబూబాబాద్,**

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు ఖాయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడి పని చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, కూటమి సిపిఐ సిపిఎం నాయకులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్. ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్,డిసిసి జిల్లా అధ్యక్షులు జెన్న రెడ్డి,భరత్ చంద్రారెడ్డి రెడ్డి, గణపురం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన డాక్టర్ బి. కళావతి భాయి





**తరంగాలు / మహబూబాబాద్,**

మంగళవారం డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చాప్ల తండా గ్రామ పంచాయతీ పరిధి లోని ధరావత్ తండాను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి భాయి సందర్శించారు. ఈ మధ్యకాలంలో ధరావత్ తండాలో ఐదు డెంగు పాజిటివ్ కేసులు నమోదు అవడం జరిగిందని దీని కొరకు పాజిటివ్ లు వచ్చిన ఇళ్లను మరియు దాని దగ్గరలోని 62 గృహములకు పైరిత్రం స్ప్రే చేయించడం జరిగిందని, తండాలోని ప్రతి గృహమును సందర్శించి తండా వాసులకు డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలపై సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా దోమలు మధ్యాహ్నం పూట కుట్టడం ద్వారా వస్తుందని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి వారం నకు రెండు సార్లు మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, నీటిని నిల్వ ఉండకుండా జాగ్రత్తలు చూసుకోవాలని, అలాగే స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బందికి కూడా పరిసరాల పరిశుభ్రత పైన సలహాలు,సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డాక్టరు నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి, ఇన్చార్జి డి పి హెచ్ ఎన్ వో మంగమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామ గెలుపు ఖాయం

**-ఖమ్మం ఓటర్లు చైతన్యవంతులు..విజ్ఞులు**
**-నామ అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారు**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**


విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతమైన వారు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేశారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడింది.తాను మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం, విశ్వాసం ఉందని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు.ఏ గ్రామం వెళ్లినా కులమతాలకతీతంగా తనను ఆశీర్వదించి, మద్దతుగా నిలిచారని చెప్పారు. కేసీఆర్ రోడ్డు షో సందర్భంగా కూడా భారీగా తరలి వచ్చారని చెప్పారు. ఓటు మాత్రం సైలెంట్ గా వేశారని పేర్కొన్నారు.ఈ ఆరు నెలల కాలంలో తాగు, సాగు నీరు, కరెంట్ కోతల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఖచ్చితంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీఆర్ఎస్ కే పడిందని భావిస్తున్నామని తెలిపారు. ఏది ఏమైనా తమకు అనుకూలంగా మంచి ఫలితాలు వస్తాయనే గట్టి నమ్మకం ఉందని చెప్పారు. తన విజయం కోసం అహర్నిశలు ..రేయింబవళ్లు శ్రమించిన పార్టీ మాజీ ఎమ్మెల్యే లు, ఇంచార్జ్ లు, సీనియర్ నాయకులు, జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేకించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నామ పేర్కొన్నారు.పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామ మచ్చలేని నాయకుడని, అత్యధిక మెజార్టీతో నామ గెలవ బోతున్నారని చెప్పారు. సామాజిక వర్గాలు, పార్టీలకతీతంగా నామ కు ఓట్లు వేశారని, మంచి మెజార్టీతో గెలవబోతున్నారన్న నమ్మకం ఉందన్నారు.కేసీఆర్ మార్గదర్శకత్వంలో నామ విజయానికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులకు, సిబ్బందికి కూడా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యకర్తల్లో ఉత్తేజం నింపిన కేసీఆర్, హారీష్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఉప్పల వెంకట రమణ, కూరాకుల నాగ భూషణం, బిచ్చాల తిరు మలరావు, పగడాల నాగరాజు, ఆర్జేసీ కృష్ణ, బెల్లం వేణు గోపాల్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఖమ్మం పార్లమెంటులో పోలైన ఓట్లు

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంట్ లో పోలైన ఓట్లు 12 లక్షల 41 వేల 135 76 .09 శాతం. ఓటింగ్ దూరంగా ఉన్న వారు 3 లక్షల 89 వేల 904 మంది–23 .91 శాతం అర్బన్ ఏరియా లో పెద్దగా ఓటర్లు ఆసక్తి చూపలేదు. ఖమ్మం , 62 .97 శాతం , కొత్తగూడెం 69 .47 శాతం నమోదఇంది. అత్యధికంగా పాలేరు నియోజకవర్గంలో 83 .77 శాతం నమోదఇంది. వైరా , మధిర లలో 81 శాతం పైగానే నమోదఇంది. సత్తుపల్లి , అశ్వారావుపేటలలో 80 శాతం పైగా నమోదఇంది. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉండగా ,12 లక్షల 41 వేల 135 –76 .09 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ..2019 ఎన్నికల్లో 11 లక్షల 39 వేల 848 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు . అంటే 75 .30 శాతం మంది –0 .79 శాతం గత పార్లమెంట్ కన్నా పోలింగ్ శాతం పెరిగింది.అయితే అర్బన్ ఏరియాలుగా ఉన్న ఖమ్మం , కొత్తగూడెంలలో ఓటింగ్ శాతం బాగా తగ్గింది.ఖమ్మంలో కేవలం 62 .97 శాతం అంటే 2 లక్షల 4 వేల 78 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.కొత్తగూడెంలో 69 .47 అంటే లక్షా 71 వేల 928 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అసెంబ్లీ ,పార్లమెంట్ కు ఒకేసారి ఎన్నికలు జరిగిన 2014 లో 82 .13 శాతం రికార్డు శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం విశేషం చేతి గుర్తా ? కారు గుర్తా ? ఓటర్లు దేవుళ్ళు ఎవరిని కరుణించారు.ఎన్నికలు పూర్తీ అయ్యాయి.కౌంటింగ్ కు




20 రోజుల సమయం ఉంది పోలింగ్ సరళిపై వివిధ రాజకీయ పార్టీలు , అభ్యర్థులు , మంత్రులు , విశ్లేషకులు ,రాజకీయ పండితులు అరా తీస్తున్నారు.లెక్కలు వేసుకుంటున్నారు.గ్రామాల వారీగా వివరాలు సేకరిస్తున్నారు.ఏ ఏ నియోజకవర్గాల్లో మండలాల్లో ఎవరికి అనుకూలంగా ఓట్లు పొలైయ్యాయి.తటస్థ ఓటర్లు ఎటు మొగ్గు చూపారు.కులాలవారీగా ఎవరికీ అనుకూలంగా ఉన్నారు.మొత్తం మీద చేతి గుర్తా,కారు కు జై కొట్టారా ..? ఓటర్లు దేవుళ్ళు ఎవరిని కరుణించారు . అనే చర్చ జరుగుతుంది.అధికార పార్టీ పై ప్రజల్లో వ్యతిరేకత ప్రభావం ఈ ఎన్నికల్లో ఎంతవరకు చూపింది బీఆర్ యస్ అభ్యర్థికి సామాజికవర్గం కలిసి వస్తుందా ? బీజేపీ అభ్యర్థికి మోడీ షరిస్మా, అయోధ్యలో రామమందిర నిర్మాణం ఓట్లు రాల్చుతుందా ? అనే చర్చలు జరుగుతున్నాయి.అధికార పార్టీకి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండటంతోపాటు , సిపిఐ , సిపిఎం , సిపిఐ (ఎం.ఎల్ మాస్ లైన్ ) పార్టీలు టీడీపీ లోని ఒక వర్గం మద్దతు అదనపు అవకాశం బీఆర్ యస్ అభ్యర్థికి సైతం టీడీపీలోని ఒక వర్గం మద్దతు ఇవ్వగా కమ్మసామాజిక వర్గం ఓట్ల పై నమ్మకం పెట్టుకున్నారు.అయితే ఓటర్లు ఈసారి సైలెంట్ గా ఓటు వేశారు.ఖమ్మం ,కొత్తగూడెం లాంటి నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం బాగా తగ్గింది.రూరల్ ప్రాంతాల్లో ఓటర్లు తమకు నచ్చిన పార్టీకి ఓటు వేసేందుకు అభిమానం చూపారు

# మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్ట్ లపై కొనసాగుతున్న దాడులు.

**-జర్నలిస్ట్ అయోధ్య రామయ్య పై దాడి.**
**-నిందితులు పున్ని ప్రసాద్, వేల్పుల రాజులను వెంటనే అరెస్ట్ చెయ్యాలి.**

**తరంగాలు /మహబూబాబాద్**

మహబూబాబాద్ పోలింగ్ సరళిని పరిశీంచేందుకు వెళ్లిన తొలి సమయం దినపత్రిక ఎడిటర్ వి. అయోధ్య రామయ్య పై దాడి చేసిన వారిని పోలీస్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ ప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డి. వై. గిరి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో వరసగా జర్నలిస్ట్ సమాజంపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాల పట్ల ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, జర్నలిస్ట్ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సిన సమయం ఆసన్నం అయిందని ఆయన పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా మహబూబాబాద్ మండలం గాంధీ పురం గ్రామంలో ఎన్నికల వార్త కవరేజ్ కోసం ఆ గ్రామంలో పోలింగ్



బూత్ కు వద్దకు వెళ్లిన జర్నలిస్ట్ అయోధ్య రామయ్యపై అదే గ్రామానికి చెందిన వేల్పుల రాజు అతని అనుచరులు ఎదురయ్యారు..వేల్పుల రాజు, మహబూబాబాద్ వై. ఎస్. ఆర్. సి. పి కాలనికి చెందిన పున్ని ప్రసాద్ లు ఇద్దరు పథకం ప్రకారమే దాడికి తెగబడ్డారు. బైక్ ను ఎదురు పెట్టి కింద పడేసి విఫరీతంగా కొట్టారని, దెబ్బలకు తాళలేక బైక్ వదిలి ప్రాణ భయంతో గ్రామం లోని ఒక ఆర్ ఎంపీ డాక్టర్ ఇంట్లోకి వెళ్లి తల దాచుకోగా ఆ ఇంట్లో నుండి బైటికి లాగి తిరిగి డాడీ చేసి రౌడీ ఇజం చేశారని డి. వై. గిరి ఆవేదన వ్యక్తం చేసారు. దాడికి పాల్పడ్డ వేల్పుల రాజు, పున్ని ప్రసాద్ ల పై హత్య యత్నం నేరం క్రింద కేసు నమోదు చేయాలని, తక్షణమే విచారణ జరిపి అరెస్టు చేయాలని మహబూబాబాద్ రూరల్ పోలీస్ లని డి. వై. గిరి డిమాండ్ చేసారు.

జర్నలిస్ట్ అయోధ్య రామయ్య పై జరిగిన దాడిని ప్రజలు, ప్రజా స్వామిక వాదులు, జర్నలిస్ట్ లు, జర్నలిస్ట్ సంఘాలు ఖండించాలని ఆయన కోరారు.

# మీ అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటా!

**-మంత్రి పొంగులేటి, పార్లమెంటు అభ్యర్థి రఘురాం రెడ్డి**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంటు స్థానంలో ఓటరు చైతన్యం స్పష్టమైంది. తెలంగాణలోని 17 స్థానాల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 75.19 శాతం ఓట్లతో ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్రంలోనే మేటిగా నిలవడం గొప్ప పరిణామం. ఈ "ఓట్ల సునామీ" సృష్టించిన సరికొత్త చరిత్రలో "నేను సైతం" భాగస్వామిని అయినందుకు గర్వపడుతున్నాను. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లోలాగే ఈ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను ప్రభంజన శక్తిగా నిలిపేందుకు కంకణం కట్టుకున్న ఖమ్మం జిల్లా ప్రజలకు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరికి, పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కి, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మట్టా రాగమయి కి, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్ కి, అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ కి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని





సాంబశివరావు కి, కాంగ్రెస్ గెలుపులో భాగం పంచుకునేందుకు కదం తొక్కుతూ గళం కలిపిన సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎం ఎల్) మాస్ లైన్ పార్టీల ప్రతినిధులు, కార్యకర్తలకు, కాంగ్రెస్ తో కలిసి నడిచిన తెలుగు దేశం పార్టీ తమ్ముళ్లకు, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో శ్రమించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నా. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలను ప్రజా క్షేత్రంలోకి తీసుకెళుతూ నాకు మరింత ప్రాచుర్యం కల్పించిన ప్రింట్ %వి% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారాన్ని మరువలేను. పార్టీపై ప్రేమతో, నాపై అభిమానంతో బహిర్గతం అవ్వకుండా నాకు వెన్నుదన్నుగా నిలిచిన అజ్ఞాత కార్యకర్తలకు సైతం రుణ పడి ఉంటా. వేసవి ఎండను సైతం లెక్క చేయకుండా ఓటు కోసం పోటెత్తిన ఓటరు మహాశయులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీరు నాపై కురిపించిన ప్రేమ, అభిమానాన్ని ఎప్పటికీ నా గుండెల్లో దాచుకుంటాను. ఈ ఎన్నికల సాక్షిగా మీతో పెనవేసుకున్న ఆ బంధాన్ని, అనుబంధాన్ని జీవిత కాలం కొనసాగిస్తానని మాటిస్తున్నాను. రామసహాయం రఘురామి రెడ్డి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

## అందరికీ అందుబాటులో కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత కేపీ.వివేకానంద



**తరంగాలు–కుత్బుల్లాపూర్**

ఈరోజు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడే వివేకానంద కి కృతజ్ఞతలు తెలిపారు.

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి




**తరంగాలు–కుత్బుల్లాపూర్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం ఉషోదయ కాలనీ లో నివసిస్తున్న జైపాల్ రెడ్డి మరియు వారి కుమారుడు ఆరవ్ ల జన్మదిన వేడుకలలో సతీ సమేతంగా పాల్గొని వారిరువురిని ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదించిన ......టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమంలో అందే లోవ కుమార్ ,కాసిం రవికాంత్ మరియు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొనడం జరిగినది.

## ఇంటి నిర్మాణం ఆపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**తరంగాలు–తొర్రూర్ రూరల్**

ఇంటి నిర్మాణాన్ని ఆపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని నాంచారి మడూరు గ్రామ నికి చెందిన బండారి సునీల్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారసత్వంగా వచ్చిన మా భూమిలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా మా పెద్దనాన్న అతని కుమారులు ఇంటి నిర్మాణాన్ని ఆపాలని అధికారులకు లేఖలు రాస్తూ పత్రిక విలేకరులకు తెలుపుతూ.. మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అతనిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విన్నవించారు. మా తాత అయిన బండారి సాయిలు కు ఐదుగురు కుమారులని వారిలో వెంకట మల్లు, యాకయ్య, ఎల్లయ్య, సోమయ్య, వీరస్వామి, వారసత్వంగా పెద్ద కుమారుడి వెంకట మల్లుకు ఇంటి పన్ను రసీదులు అతని పేరు మీదికి రావడంతో ఇప్పుడు మొత్తం నాదే అని అతని కుమారులైన బండారి గణేష్, బండారి శీను నా ఇంటి నిర్మాణాన్ని ఆపుతున్నాడని, నాకు ఇద్దరు ఆడపిల్లలు, నేను నా ఇంటి నిర్మాణం ఆపడంతో నాకు నిలువ నీడ లేకుండా భార్య పిల్లలు రోడ్డు మీద పడే అవకాశం ఉందని అధికారులు స్పందించి నా ఇంటి నిర్మాణాన్ని పునరుద్ధరించాలని ఆయన పత్రికల ద్వారా అధికారులను వేడుకున్నారు.

## ఉత్సవాల కోసం బయటకు తీసిన శ్రీలక్ష్మీనారాయణ రథం

**తరంగాలు– మద్నూర్**



మద్నూర్ మండల కేంద్రంలోని రతం గల్లిలో గల శ్రీ లక్ష్మీనారాయణ రథోత్సవాలు ఈనెల 23– 24, రెండు రోజులపాటు జరుపనున్నాయి. ప్రతి సంవత్సరం బుద్ధ పౌర్ణమి రోజున జరిపే రథోత్సవానికి శ్రీ లక్ష్మీనారాయణ వ్రతాన్ని మంగళవారం సాయంత్రం బయటకు తీశారు. రథోత్సవాలు ఈనెల 23, 24, రెండు రోజులపాటు జరగనున్నాయి. ఈనెల 23న రాత్రి పౌర్ణమి రోజున వ్రతాన్ని ఊరేగిస్తారు. ఈనెల 24న ఉదయం నుంచి సాయంత్రం వరకు కుస్తీ పోటీలు లక్ష్మీనారాయణ ఆలయంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుపబడుతాయి. రథోత్సవాలు ప్రతి సంవత్సరం గ్రామస్తులు కలిసి ఘనంగా నిర్వహిస్తారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచిన ప్రజానీకం కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలిచి సోనియమ్మ రాహుల్ గాంధీ...సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం పై విశ్వాసంతో.. తెలంగాణ ప్రగతి కోసం మళ్ళీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున భారీ మెజార్టీ తో కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచిన ప్రజానీకానికి.. రైతాంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ కృతజ్ఞత లేఖ

ప్రియమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలారా నాలుగు దశాబ్దాలుగా నా రాజకీయ జీవితంలో వెన్నంటి ఉండి రాజకీయ సమీకరణాలు మారినప్పుడల్లా నా నిర్ణయం కు అండగా ఉంటూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం భాగస్వాములు గా ఉంటూ ఐదు నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో సోనియమ్మ రాహుల్ గాంధీ...రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ నీ భారీ మెజార్టీ తో గెలిపించి ప్రజా తీర్పు ఇచ్చారు. ఐదు నెలల కాలంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు అవుతున్న తీరు.. ప్రజా సంక్షేమ పాలన.. ప్రజా పాలన చూసిన మీరు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంతో విశ్వాసం తో మద్దతుగా నిలిచిన మీకు కృతజ్ఞత లు తెలుపుతూ ..ఈ ఎన్నికల ప్రచారం లో తిరిగినప్పుడు గత నలభై ఏళ్ల నా రాజకీయ జీవితంలో నేను చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఫలితాలు ఇచ్చాయో ...ఇంకా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో ప్రజా క్షేత్రంలో చూసా.భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధిలో పూజ్యులు ఎన్టీఆర్ ఆశీర్వాదం తో నా రాజకీయ ప్రస్థానంలో నలభై ఏళ్లుగా నా ఆశయం నా సంకల్పం గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడమే నలభై ఏళ్ల రాజకీయలి జీవితంలో ఎన్టీఆర్,చంద్రబాబు, కసీఅర్,ప్రస్తుతం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న నేను ఈ టర్మ్ లో సీఎం రేవంత్ రెడ్డి సహకారం తో నా రాజకీయ లక్ష్యం గా ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాలని విశ్వాసం తో ఉన్నా.నేను గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు వాటి ఫలితాల గూర్చి ప్రజలు చెబుతుంటే పదవులు శాశ్వతం కాదు చేసిన పనులే చరిత్రలో నిలుస్తాయనీ రుజువైంది.గోదావరి జలాల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలంగా మార్చే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడం,ఈ వానాకాలం సీజన్ లోనే గోదావరి జలాలను వైరా రిజర్వాయర్ కు తరలించే లింక్ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయడం,యావత్ తెలంగాణ కే ఉమ్మడి ఖమ్మం జిల్లా ను పామాయిల్ హబ్ గా మార్చడం, పామాయిల్ సాగుతో రైతును రాజుగా మార్చేలా కాంగ్రెస్ పాలన ౖతులకు మేలు చేసేందుకు బుగ్గపాడు ఫుడ్ పార్క్ పూర్తి చేసి ప్రాసెసింగ్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తాం.



పామాయిల్ రైతులకు అవసరం ఉన్న చోట పామాయిల్ ఫ్యాక్టరీ లు ఏర్పాటు చేస్తాం. జాతీయ రహదారు లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను ప్రగతి బాటలో సాగుతుంది.

**అమరావతి టూ జగదల్ పూర్**
**సూర్యాపేట టూ రాజమండ్రి**
**కోదాడ టూ కురవి**

కొత్తగూడెం టూ హైదరాబాద్ వయా ఇల్లందు జాతీయ రహదారులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుదిక్కులా జాతీయ రహదారుల ఏర్పాటు తో ప్రజానీకం ప్రగతి పథంలో విశ్వాసం తో ఉన్నారు.గోదావరి జలగండం లేకుండా గతం లో నిర్మాణం చేసిన కరకట్ట భద్రాద్రి కి శ్రీ రామ రక్ష గా నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ కరకట్ట విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయడం ఈ వానాకాలం నాటికి కరకట్ట విస్తరణ పనులు పూర్తి చేయడం, ఖమ్మం నగరానికి మున్నేరు వరద గండం లేకుండా రేవంత్ రెడ్డి సర్కార్ రక్షణ గోడలు నిర్మాణ పనులు త్వరితగతిన సాగుతున్నాయి.

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ గా ప్రచారం లో నా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు గతంలో నేను చేపట్టిన అభివృద్ధి పనులు పట్ల ప్రజలు చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలిపినపుడు ఓ నాయకుడు గా ప్రజా జీవితంలో ఎంతో సంతృప్తి ఇచ్చింది.భద్రాద్రి సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజా సేవ చేసే భాగ్యం దక్కింది....మంత్రి పదవంటే హంగామా ఆర్భాటం కోసం కాదు ప్రజా జీవితంలో మార్పు వచ్చేలా ఏజెన్సీ ప్రాంత వాసులను నాగరిక సమాజం వైపు అడుగులు వేసేలా నలభై ఏళ్ల నా రాజకీయ జీవితం లో నా ఆశయం నెరవేరిన సంతోషం కనిపించింది

**భద్రాచలం డివిజన్ లో**
**కూనవరం....తాలిపేరు**

వెంకటాపురం హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణం....జాతీయ రహదారుల నిర్మాణం తో పల్లెలు ప్రగతి బాట పట్టగా మానవ వికాసం వెల్లివిరిసింది. గ్రామాలకు రహదారులతో విద్యా వైద్యం అగ్రి మార్కెటింగ్ రిటైల్ మార్కెట్ అందుబాటు లోకి వచ్చింది.గుండాల ఏజెన్సీ లో గతం లో నేను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎలాంటి ఫలితాలు ఇచ్చాయి ఏ విధంగా తమ జీవితాల్లో మార్పు వచ్చింది ఆదివాసీ గిరిజనులు నన్ను కలిసి వారి సంతోషం వ్యక్తం చేస్తుంటే నా కళ్ళల్లో ఆనంద భాష్పాలు...నా రాజకీయ లక్ష్యం నెరవేరిన సంతోషం నన్ను తడిమింది. నలభై ఏళ్ల రాజకీయ జీవితంలో నాగరిక సమాజం కు దూరంగా ఉన్న ఆదివాసీలు కొండ రెడ్లు జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం నిరంతరం సాగుతూనే ఉంది. పోడు వ్యవసాయం చేసే రైతులకు కష్టాలు లేకుండా కాంగ్రెస్ పాలనలో సౌకర్యాలు, ఆదివాసీ గిరిజన మైనార్టీ ల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి పాలనలో ఆరు గ్యారంటీ పథకాలు వెలుగులు నింపే కార్యక్రమాలు సాగేలా..కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం తో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి జై కొట్టిన ప్రజానీకం కు సోనియమ్మ రాహుల్ గాంధీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లో తెలంగాణ ప్రగతి పథంలో దేశానికే మార్గదర్శి గా నిలుస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ లోనే అభివృద్ధిలో తనదైన ముద్ర వేసేలా కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసం తో పార్లమెంట్ ఎన్నికల్లో అండగా నిలిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజానీకానికి

హృదయ పూర్వక కృతజ్ఞతలు

**మీ తుమ్మల**
**వ్యవసాయ శాఖ మంత్రి**

## ఘనంగా డాక్టర్ పిడమర్తి రవి పుట్టినరోజు వేడుకలు



**తరంగాలు-గోవిందరావుపేట**

మాదిగ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పసర గ్రామంలో నేతాజీ డాక్టర్ పిడమర్తి రవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిడమర్తి రవి చిత్రపటం ముందు పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్ ను ఉంచి కట్ చేసి బర్త్ డే సెలబ్రేషన్ జరుపుతున్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మాదిగ వర్గీకరణ పిడమర్తి రవితోనే సాధ్యమని అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజా గొంతుక డాక్టర్ రవి అని అన్నారు. ఉస్మానియాలో తెలంగాణ ఉద్యమసారధిగా, తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిచిన రవి ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని అన్నారు. ఈ కార్యక్రమంలో పరువు మాదిగ జేఏసీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**తరంగాలు-గోవిందరావుపేట**

జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మంగళవారం మండల కేంద్రంలోని గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఇంకా మెరుగైన సేవలను అందించి ముందుండాలని పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది.తదనంతరం గోవిందరావుపేట పీహెచ్సీ పరిధిలోని రంగాపురం లోగల ఉప ఆరోగ్య కేంద్రాన్ని( సబ్ సెంటర్ ) కూడా తనిఖీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ , డాక్టర్ సునీత,హెల్త్ అసిస్టెంట్ జంపయ్య వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

## ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు: చెన్నకేశవరావు

-కాంగ్రెస్ విజయానికి కారణం పార్టీని నమ్ముకుని ఉన్న శ్రేణులే..
- కొత్తగా చేరిన వారితో పోతున్న పార్టీ ప్రతిష్ట..
- పార్టీ పూర్వ నేతల ఆవేదన..

**తరంగాలు-అశ్వారావుపేట**

పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని,పోలింగ్ ను విజయవంతం చేసిన ఓటరు మహాశయులకు,ఎంతో కాలంగా కాంగ్రెస్ నే నమ్ముకుని పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసిన శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపుతూ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు అద్యక్షతన మంగళవారం తన గృహం పూర్వ నాయకులు పలువురు తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రికా ప్రకటన ఒకటి విడుదల చేసారు.అందులోని సారాంశం ప్రకారం%ొ% పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రామ సహాయం రఘురామ రెడ్డి గారి విజయం కోసం గ్రామ లలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లు అర్థమయ్యేలా చెప్పి కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లతో విజయం సాధించేలా కృషిచేసిన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని బ్రతికించు



కున్న మాకు అవమానాలు మిగిలాయి అని, పూటకో పార్టీ మార్చే వాళ్ళు, ఇసుక దందా,మట్టి దందా, మద్యం మాఫియా,భూ దందాలు,సెటిల్మెంట్ లు చేసే వాళ్లను మా మీదపెట్టి కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని,కాంగ్రెస్ ను బ్రతికించు కున్న వాళ్ళని అవమానిస్తున్నారని,రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ కలకాలం ముందుకు సాగాలంటే ప్రజలకు చేరువయ్యే కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడుకోవడం ఒక్కటే మార్గం అని అధిష్టానానికి విన్నవించుకున్నారు. కొంతమంది మూర?ంగా మా వల్లే కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్పుకోవడం హాస్యంగా ఉందని,అసలు రాబోయే విజయానికి కారణం గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలం,అలాగే కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం, గతంలో ఈ ప్రాంతంలో మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావు చేసిన అభివృద్ధి తో పాటు ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడమే ప్రధాన కారణం అని అన్నారు.తిరిగి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారు అని ప్రజల నమ్మకం, అలాగే కార్యకర్తల కృషి ఇలా ఎన్నో కోణాలు కాంగ్రెస్ పార్టీకి విజయానికి తోడయ్యాయి అని ఇది ఏ ఒక్కరి గెలుపు కాదు, అందరి కృషి ఫలితం అందరి అభిమానం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యేష్ట సత్యనారాయణ చౌదరి,దాసరి నాగేంద్ర,మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కే పాషా,సత్యవరుపు బాలగంగాధర్( బాలయ్య), చిమటబోయిన సత్యనారాయణ,జల్లిపల్లి దేవ రాజ్,రాచకొండ బంగారు,ఎస్.కే బషీర్,చల్లా రమాదేవి,దాసరి రవి,శివ రాశి సురేష్,చిట్టెమ్మ,మోహన్ రావు లు పాల్గొన్నారు.

## దేశంలో ఇండియా కూటమి రావడం ఖాయం: డిప్యూటి సీఎం భట్టి

- తెలంగాణ రాష్ట్రంలో 12 కాంగ్రెస్ ఎంపీ సీట్లు గెలుస్తాయి

**తరంగాలు-మల్హర్ రావు**

దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 12 నుంచి 14 కాంగ్రెస్ పార్టీ ఎంపీ సీట్లు గెలుపొందడం జరుగుతుంది అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆహ్వానం మేరకు మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలో ధన్వాడలో గ్రామంలో శ్రీదత్తాత్రేయ శివ పార్వతుల మూడవ వార్షికోత్సవ వేడుకలకు హాజరై ప్రత్యేక



పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీదర్ బాబు, ఎమ్మెల్యేలు అడ్డూరి లక్ష్మన్ కుమార్, విజయరమన రావు, మక్కాన్ సింగ్ రాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉన్నందున దేశ ప్రజలు ఇండియా కూటమిని ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో 12 నుంచి 14 వరకు ఎంపీ సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ.500 లకే సబ్సిడీ వంట గ్యాస్,రూ.10 లక్షలతో ఆరోగ్యశ్రీ ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు అమలు చేశామని, త్వరలో మరో రెండు గ్యారెంటీలైన రైతు ఋణమాఫి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు అమలు చేస్తామన్నారు.నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేన్స్ ఫిలిం ఫెస్టివల్ కు వనపర్తి యువకుడు...

-ఎడిటింగ్ విభాగంలో రాఘవేందర్ కు ఆహ్వానం...
-తాను ఎడిటింగ్ చేసిన ఇన్ రిట్రీట్ అనే చిత్రం ప్రదర్శనకు ఎంపిక...
-హర్షం వ్యక్తం చేస్తున్న వనపర్తి వాసులు..

**తరంగాలు-వనపర్తి**

ప్రపంచ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొనడానికి వనపర్తికి చెందిన రాఘవేందర్ ఆహ్వానం అందుకున్నారు. రాఘవేందర్ ఎడిటింగ్ చేసిన ఇన్ రి ట్రీట్ అనే గంట15 నిమిషాల నిడివి గల భారతదేశంలోని లడక్ ప్రాంతీయ భాష లో తీసిన ఈ చిత్రం కేన్స్ ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శించడానికి ఎన్నికయింది. ఈ సందర్భంగా రాఘవేందర్ ను ఫ్రాన్స్ లో జరుగుతున్న ఫిలిం ఫెస్టివల్ కు హాజరు కావాల్సిందిగా నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. 30 సంవత్సరాల క్రితం ఊరు వదిలి వెళ్ళిన ఒక వ్యక్తి తిరిగి తన సొంత ప్రాంతానికి వచ్చి పొందిన మానసిక ఉద్వేగాల సమాహారమే ఇన్ రిట్రీట్ సినిమా కథాంశం. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన



ఉప్పుగంటి యాదగిరి భారతి ల కుమారుడు ఉప్పుగంటి రాఘవేందర్ వనపర్తిలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న అనంతరం 2012 నుంచి 2018 వరకు పూణేలోని ఫిల్మ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో ఫిల్మ్ ఎడిటింగ్ విభాగంలో పీజీ డిప్లమా పూర్తి చేశాడు. ప్రేక్షకులను విశేషంగా అలరించి అవార్డులు సాధించిన మల్లేశం... హౌ ఇస్ దట్ ఫార్ మండే అనే రెండు చిత్రాలకు రాఘవేంద్ర ఎడిటింగ్ చేయడం విశేషం. మొదటి రెండు చిత్రాలకు చిత్ర పరిశ్రమకు చెందిన మేధావులతో ప్రశంసలు అందుకున్న రాఘవేందర్ తాను ఎడిటింగ్ చేసిన మూడవ చిత్రం ఇన్ రీ ట్రీట్ ఏకంగా ఫ్రాన్స్ లో జరుగుతున్న అంతర్జాతీయ కెన్ ఫిలిం ఫెస్టివల్ కు ఎంపిక కావడం గొప్ప విశేషంగా చెప్పుకోవచ్చు. రాఘవేందర్ తో పాటు పూణేలో దర్శకత్వ విభాగంలో శిక్షణ పొందిన మైసమ్ ఆలీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. రాఘవేందర్ తాత నారాయణ వనపర్తి ప్రాంతంలో గొప్ప ఆర్టిస్టుగా మొట్టమొదటి ఫోటోగ్రాఫర్ గా గుర్తింపు పొందారు. రాఘవేంద్ర సైతం ఈ రంగాన్ని ఎంచుకోవడానికి ఒక కారణమని గర్వంగా చెప్తున్నాడు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన రాఘవేంద్ర చిన్న వయసులోనే ఎడిటింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం, అతను ఎడిటింగ్ చేసిన చిత్రం కేన్ ఫిలిం ఫెస్టివల్ లో ప్రదర్శించ బడుతుండడం పట్ల ఈ ప్రాంతానికి చెందిన మేధావులు. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మునుముందు అతను మరింత పెద్ద స్థాయికి చేరుకోవాలని కోరుకుంటున్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బలి పశువును చేశారు

-బీజేపీతో బిఆర్ఎస్ కు లోపాయికారి ఒప్పందం
-అసెంబ్లీ ఎన్నికల ఫలితమే రిపీట్ కాబోతుంది
-స్థానిక నాయకులు కొందరు విషం కక్కుతున్నారు.
-కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు సిపిఎం, సిపిఐ సహకారం మరువలేం.
-వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి

**తరంగాలు-వనపర్తి**

పార్లమెంట్ ఎన్నికలలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను బిఆర్ఎస్ నాయకులు బలిపశువును చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అసెంబ్లీ ఎన్నికల్లో నియంత పాలనను అంతం చేయడం కోసం సేవ్ వనపర్తి నినాదంతో ప్రజలను చైతన్యం చేశామని పార్లమెంటు ఎన్నికల్లోను అదే స్ఫూర్తితో ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పని చేశారని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఊహకందని తీర్పు ఇవ్వనున్నారని తెలిపారు.పార్టీని, మల్లు రవిని ఆదరించిన ఓటరు దేవుళ్ళందరికీ శిరసు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు సిపిఎం, సిపిఐ నాయకులు పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ సహకారం అందించి ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను నేరుగా గుడ్ మార్నింగ్ వనపర్తి పేరుతో ప్రతి ఇంటిని కలవడం సంతోషంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఏజెంట్లు కనిపించకుండా పోయారని,



దాని వెనుక కారణం ఏంటి? నియోజకవర్గంలో చేసిన అవినీతిని కాపాడుకోవడానికి బిజెపితో రూపాయికారి ఒప్పందం కుదుర్చుకున్నారా?.. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందే చెప్పినట్లు బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య ఫెవికాల్ బంధం ఉందనే విషయం తేటతెల్లం అయిందన్నారు. స్థానిక మాజీ నాయకులు కొందరు తనపై బురద జల్లి లోలోపల మురిసిపోవాలనుకుంటున్నారని, అలాంటి వారి మైండ్ దొబ్బి కడుపులో కత్తెర్లు, నోట్లో చక్కర్లు పెట్టుకొని విషం కక్కుతున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన కొందరు నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారానికి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కిందిస్థాయి నుంచి వచ్చిన తనకు ఎవరితో ఎట్లా మాట్లాడాలో తెలుసని, కాంట్రాక్టర్ గా పనిచేసిన అనుభవంతో నియోజకవర్గంలో ఏ పనులు ఎంత నాణ్యతతో చేయాలో కూడా తెలుసు అన్నారు. ఇకనుంచి నియోజకవర్గ అభివృద్ధిపై పూర్తిగా సమయం కేటాయిస్తామని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన లబ్ధిదారులకే వర్తింప చేస్తామన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, కాలుకు ముళ్ళు గుచ్చిన తాను దగ్గరుండి తీస్తానని భరోసా ఇచ్చారు. తాను గతంలో చెప్పిన విధంగా మొదటి నుంచి తన వెంట నమ్మకంగా ఉన్న వారికే అన్ని పదవులు వరిస్తాయని, లోకల్ బాడీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరికి తానే బీఫామ్ అందించి గెలిపించుకుంటానని అన్నారు. పూటకో మాట చెప్పే బ్యాచ్ తనకు తెలుసని, అలాంటివాళ్లు కుళ్లుకుంటూ ఉండాల్సిందే అన్నారు. అంతేకాకుండా జర్నలిస్టుల ప్లాట్ల తొలగింపు విషయంలో కూడా తన ప్రమేయం ఏమాత్రం లేదని, త్వరలో ఒక ప్రణాళిక బద్ధంగా రిపోర్ట్ తయారుచేసి అర్హత కలిగిన జర్నలిస్టులకు పక్కాగా ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కౌన్సిలర్ భాష నాయక్, ఖిల్లా ఘనపురం మండల నాయకులు, సాయి చరణ్ రెడ్డి, మైనార్టీ నాయకుడు రహీం, వహీద్, నాయకులు ఎల్ఐసి కృష్ణ, ఉమ్మల రాములు, సత్యశిలరెడ్డి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నా

- ఓటర్లు నా పక్షానే నిలిచారు
-నేను చేసిన అభివృద్ధే నన్ను గెలిపిస్తుంది
- నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు
- బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**తరంగాలు-ఖమ్మం**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు నియోజకవర్గ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటర్లను కలిసి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే ఫోన్‌లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. వైరా మండలం తాటిపూడి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించినప్పుడు గదిలో ఒక ట్యూబ్ లైట్ మాత్రమే ఉండడం వల్ల సరిగా కనిపించడం లేదని ఓటర్లు సమస్యను నామ దృష్టికి తీసుకురాగా నామ సత్వరమే స్పందించి కలెక్టర్‌కి ఫోన్ చేసి సమస్యను వివరించి,



పరిష్కరించారు.ఖమ్మం కవిత పీజీ కాలేజీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న నామ నాగేశ్వరరావు తర్వాత పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలింగ్ జరిగిన తీరును బట్టి ఓటర్లు బీఆర్ఎస్ పక్షానే నిలిచారని అన్నారు. తాను అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నట్లు నామ స్పష్టం చేశారు. తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు, పని చేసిన తీరు, రైతు బిడ్డగా తనను జిల్లా ఓటర్లు ఆదరించారని భావిస్తున్నానని చెప్పారు. తన విజయం కోసం పని చేసిన జిల్లా, మండల, గ్రామ, బూత్ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు

## మండలంలో తునికాకు కల్లాలు ప్రారంభం




**తరంగాలు-ముత్తారం**

ముత్తారం మండలంలో రెండు సెక్షన్ల కింద తూనికాకు కల్లాలను ప్రారంభించినట్లు అటవీ శాఖ సెక్షన్ అధికారి నర్సయ్య మంగళవారం తెలిపారు. ముత్తారం ఎ3 సెక్షన్ పరిధిలో అడవి శ్రీరాంపూర్, ముత్తారం బి4 సెక్షన్ పరిధిలో కేశనపల్లి, దరియాపూర్, హరిపురం, మచ్చుపేట, పారుపల్లి, మైదబండ గ్రామాల్లో ఈ కల్లాలను ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. తూనికాకు కల్లాలను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు..

## వైస్ ఎంపీపీని కలిసిన బీఆర్ఎస్ నాయకులు



**తరంగాలు-తొగుట**

వైస్ ఎంపీపీని బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం మండలం లోని తుక్కాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయ కులు వైస్ ఎంపీపీ బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ ఎన్నికల సంద ర్భంగా దాదాపు నెల రోజులుగా బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికలు ముగిసిన సంద ర్భంగా వైస్ ఎంపీపీ ని మర్యాద పూర్వకంగా కలి శారు. ఎంపిని కలిసిన వారిలో విద్యార్థి విభాగం అధ్యక్షుడు లింగాల ప్రశాంత్, యూత్ విభాగం ఉపాధ్యక్షులు బరెంకాల దయాకర్, దూలం నవీన్ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు బోయిని బాలరాజు, బరెంకాల రవి, లింగాల స్వామి, మాజీ సర్పంచ్ బరింకల రాజయ్య, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షు డు బరెంకాల కర్ణాకర్, కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిక్కుడు రమేష్, బరెంకాల కనక య్య, సోషల్ మీడియా కన్వీనర్ చిక్కుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

## 12 నుంచి 14 ఎంపి సీట్లు గెలుస్తున్నాం

-డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**తరంగాలు-జయశంకర్ భూపాలపల్లి**



జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మధన్యమైం దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీచేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాలలో క్షత్రియ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



**తరంగాలు-ఆర్మూర్** సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాలలో మండలంలోని చేపూర్ క్షత్రియ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. 97% ఉత్తీర్ణతను పాఠశాల సాధించింది. పాఠశాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఉత్తీర్ణత సాధించారు .వెలుమల శ్రీశాంత్ 89%, మైలారం వర్షిత్ రెడ్డి 84%, దుబ్బాక మధురిమ 82%, కొండం వేదశ్రీ 80% ఇలా మరెన్నో ఉత్తీర్ణత శాతాన్ని క్షత్రియ విద్యార్థులు సాధించారు. ఈ సందర్భంగా క్షత్రియ విద్యాసంస్థల సెక్రటరీ అల్జాపూర్ దేవేందర్, కోశాధికారి అల్జాపూర్ గంగాధర్ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నరసింహ స్వామి విద్యార్థులను మంగళవారం ఘనంగా సన్మానించారు.డిసెంబర్ నుండి ఫైనల్ పరీక్షల వరకు 62 రోజుల పాటు నిరంతరంగా నిర్వహించబడిన ఇంటెన్సివ్ కోచింగ్ లో ప్రతి పాఠంలో నుండి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరించి, చదివించడం జరిగిందని ప్రిన్సిపల్ పి. లక్ష్మీ నరసింహస్వామి అన్నారు.



## రిలీజ్‌కు రెడిగా ఉన్న విక్రమ్...తంగలాన్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న హిస్టారికల్ డ్రామా తంగలాన్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే. తాజాగా దీనిపై మరో వార్త వచ్చేసింది. తంగలాన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుండటం దాదాపు ఫైనల్ అయినట్టేనని దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను షేర్ చేయగా.. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలిసిపోతుంది. ఈ వీడియో చూసిన మూవీ లవర్స్ విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.



## స్టన్నింగ్ లుక్స్ తో జాన్వీ కొత్త సినిమా క్రేజీ ప్రమోషన్..

ప్రస్తుతం ఉన్న యూత్ కి జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేదు.. ఈ ముద్దుగుమ్మ తన గ్లామర్ తోనే ఆమె మిలియన్ల కొద్దీ అభిమానులని సొంతం చేసుకుంది. శ్రీదేవి కుమార్తె అనే బ్రాండ్ ఉన్న తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది. బాలీవుడ్ లో నాలుగు పదులు వయసు దాటినప్పటికీ కొందరు హీరోయిన్లు కూడా గ్లామర్ తో నెట్టుకొచ్చేస్తున్నారు. అయితే జాన్వీ కపూర్ కూడా గ్లామర్ ఎంత ముఖ్యమో బాగా తెలుసు. అందుకే ఈ ముద్దుగుమ్మ జిమ్ కి వెళ్లి మంచిగా ఫిట్ నెస్ పై దృష్టి పెడుతూ ఉంటుంది. జిమ్ బయట తరచుగా జాన్వీ ఫొటోస్ వైరల్ అవుతుండడం చూస్తూనే ఉన్నాం. పొట్టి జిమ్ వేర్ లో జాన్వీ దర్శనం ఇస్తూ ఉంటుంది. జాన్వీ కపూర్ బాలీవుడ్ లో ఫ్యూచర్ స్టార్ హీరోయిన్ గా అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం జాన్వీ బాలీవుడ్ లో వరుస చిత్రాలు చేస్తోంది. ప్రస్తుతం జాన్వీ రాజ్ కుమార్ రావు తో కలసి మిస్టర్ అండ్ మిసెస్ మహి అనే చిత్రంలో నటిస్తోంది. ఇది క్రికెట్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం. టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని రియల్ లైఫ్ లవ్ స్టోరీ ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది మే 31న ఈ చిత్రం రిలీజ్ కి రెడీ అవుతుండడంతో జాన్వీ కపూర్, రాజ్ కుమార్ రావు ప్రమోషన్స్ తో హెూరెత్తిస్తున్నారు. ఇప్పుడు క్రేజీ శారీలో జాన్వీ కపూర్ కళ్ళు ఇచ్చింది. రెడ్ అండ్ బ్లూ కలర్ లో ఉన్న శారీ, మహి అని రాసి ఉన్న బ్లౌజ్ లో జాన్వీ కపూర్ మెరిసింది. ప్రస్తుతం ఈ ఫోటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## రాత్రి ఎనిమిది తర్వాత ఆ పనిచేయనంటున్న తమన్నా



తమన్నా ప్రస్తుతం తెలుగులోసినిమాలు తగ్గించింది. బాలీవుడ్ మీద ఈ అమ్మడు ఎక్కువ ఫోకస్ పెట్టింది. బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అలరిస్తుంది. టాలీవుడ్ లో ఒకానొక టైంలో ఈ చిన్నదిస స్టార్ హీరోయిన్ గా రాణించింది. త్వరలోనే ఈ చిన్నది పెళ్లి పీటలు ఎక్కనుందని తెలుస్తోంది. ఈ ముద్దుగుమ్మ విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. ఈ ఇద్దరూ చాలా కాలంగా ప్రేమలో తేలిపోతున్నారు. త్వరలోనే పెళ్లితో ఒక్కటి కానున్నారు. ఇదిలా ఉంటే తమన్నా గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. కానీ ఈ మిల్కీ బ్యూటీకి ఓ వింత అలవాటు ఉందన్న విషయం మాత్రం చాలా మందికి తెలియకపోవచ్చు. ఆ విషయం తెల్సిస్తే నిజంగా షాక్ అవుతారు రాత్రి ఎనిమిది తర్వాత ఈ చిన్నది ఇల్లు దాటి బాయటకు రాదంట. అవును ఎనిమిది గంటల తర్వాత నైట్ ఎక్కడికి వెళ్లడం కానీ.. ఏదైనా పని చేయడం లాంటివి చెయ్యడంట తమన్నా. అది అంత మంచిది కాదు అని అంటుంది ఈ అమ్మడు. తెలుగులో దాదాపు అందరు హీరోలతో నటించిన తమన్నా ఇప్పుడు బాలీవుడ్, కోలీవుడ్ లో సినిమాలు చేస్తుంది. ఇటీవలే బాక్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది.


## బాలీవుడ్‌లో బంపరాఫర్



మలయాళీ భామ కీర్తి సురేష్‌కు గత ఏడాది బాగా కలిసొచ్చింది. తెలుగులో దసరా, భోళాశంకర్ విజయాలు ఆమె కెరీర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ప్రస్తుతం ఈ భామ తమిళంలో మూడు సినిమాలతో బిజీగా ఉంది. మరోవైపు ఈ ఏడాది 'బేబీ జాన్' చిత్రంతో హిందీ చిత్రసీమలో అరంగేట్రం చేస్తున్నది కీర్తి సురేష్. వరుణ్‌ధావన్ హీరోగా నటిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ జరపుకుంటున్నది. తాజా సమాచారం ప్రకారం కీర్తి సురేష్ హిందీలో బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే.. అక్షయ్‌కుమార్ హీరోగా ప్రియదర్శన్ దర్శకత్వంలో ఓ సినిమాకు సన్నాహాలు జరుగుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్‌కు బాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారు. ఇందులో కీర్తి సురేష్‌ను కథానాయికగా ఖరారు చేయబోతున్నారని తెలిసింది. హీరోయిన్ పాత్ర కోసం అలియాభట్, కియారా అద్వాణీ పేర్లను పరిశీలించిన చిత్ర బృందం చివరకు కీర్తి సురేష్‌ను కన్‌ఫర్మ్ చేసిందని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్‌లో ఆమె కెరీర్ మరింతగా ఊపందుకుంటుందని అభిమానులు భావిస్తున్నారు.

## అల్లు శిరీష్..బడ్డీ ఫస్ట్ లుక్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ ప్రస్తుతం బడ్డీ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియోను లాంఛ్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. రౌడీ గ్యాంగ్ టెడ్డీని చంపేందుకు ప్రయత్నించే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ వీడియో చెబుతోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఆ పిల్ల కనులే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను ఉదయం 10 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు ఫోన్‌లో చిట్‌చాట్ చేస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇక టెడ్డీ మనుషుల్లా ప్రవర్తించడం.. రౌడీలు టెడ్డీని టార్గెట్ చేయడం.. అల్లు శిరీష్ టెడ్డీని కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాడనే అంశాల చుట్టూ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆర్య నటించిన టెడ్డీకి రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రానికి సామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేళ్ రాజా సమర్పణలో ఆధన జ్ఞానవేళ్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు. బడ్డీలో అజ్మల్ అమిర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ అలీ, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. బడ్డీకి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నాడు. అల్లు శిరీష్ ఈ సారి ఎవరూ టచ్ చేయని స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు గ్లింప్స్‌తో అర్థమవుతోంది. అల్లు శిరీష్ చివరగా ఊర్వశివో రాక్షసివో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అందుకోలేకపోయింది.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com